# ప్రథమ భాష – తెలుగు 04L

# ఎస్.ఎస్.ఎల్.సి మాదిరి ప్రశ్న పత్రిక

**అంకములు: 100** **అవధి: 3 గం॥**

## భాగము – ఎ

## [పద్య, గద్యములు]

**క్రింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి: –** **11X1=11**

1. మొట్ట మొదటి భారతీయ విమాన చోదకుడెవరు?
2. వాణిజ్యవేత్త ఎలాంటివాడు?
3. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది?
4. సామెతను కన్నడంలో ఏమని పిలుస్తారు?
5. భారతీయ జ్ఞాన పీఠ సంస్థను ఎవరు స్థాపించారు?
6. గంగా స్నానం ఎలాంటిది?
7. త్రిజట కలలో రాముడెలా కనిపించాడు?
8. చంద్రకేదారంలో చీకటి ఏమి చేసింది?
9. కుంతీ దేవి ఎలాంటి పుత్రులను కన్నది?
10. వజ్రనాభుడు ఎవరిపైన దండెత్తాడు?
11. శకుంతల భర్త ఎవరు?

**క్రింది వానికి మూడు – నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి:** **9X2=18**

12. కల్పనా చావ్లా బాల్యాన్ని గురించి రాయండి.
13. స్వయం ఉపాధి కల్పనలోని దశలెన్ని? అవిఏవి?
14. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు?
15. వైద్యానికి సంబంధించిన సామెతలను తెలపండి?
16. వృద్ధమాతాపితలున్నయిల్లు ఎలా ఉంటుంది?
17. కంబార గారికి దేనికై జ్ఞానపీఠ ప్రశస్తి లభించింది?
18. పంపా సరోవరమనే పేరు ఎలా వచ్చింది?
19. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి?
20. 'సంధియొనర్పు' మని కుంతీదేవి కర్ణున్ని ఎందుకు కోరింది?

**క్రింది వానికి సందర్భములను వివరించండి:** **4X3=12**

21. "శరీర మాద్యం ఖలుధర్మసాధనమ్".
22. 'దేశభాషలందు తెలుగు లెస్స' అను నానుడి ఎరుగరా!
23. వనధి లోపల లంకవడి గూలగంటి.
24. మాటలాడ పనికలిగి వచ్చితిని.

**క్రింది వారి కవి, కాలాదులు, ఇతర రచనలు, బిరుదులను తెలపండి:** **2X3=6**

25. దేవులపల్లి రామానుజరావు
26. ఎఱ్ఱా ప్రెగ్గడ

**క్రింది వానిలో ఒక పద్యమును పాదభంగం లేకుండా రాయాలి:** **1X4=4**

27. చదువదియెంత గల్గిన ____________________________భాస్కరా!

లేదా

ఒంటి జరింపకు ____________________________ సందడియగుచో

**క్రింది పద్యమునకు భావము రాయండి:** **1X4=4**

28. ఓహో, కృషీవల! ఓ కష్టజీవి
జీవాలు సంపుష్టిజెందు నీ కృషిని
లోకాలు జీవించు నీకష్టమందు
అన్నదాతవు నీవు అన్నమే నీవు!

**క్రింది వానిలో ఏవేని రెండు ప్రశ్నలకు 8 – 10 వాక్యాలకు మించకుండా జవాబులు రాయండి.**

29. 'కలహ కారణం' పాఠమాధారంగా భీముని వృత్తాంతాన్ని తెల్పండి. **2X4=8**

[లేదా]

'నాసా' లో కల్పన శిక్షణను గురించి వివరించండి.

30. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేవి?

[లేదా]

'మమకారం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**క్రింద యిచ్చిన అపరిచిత గద్యమును చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి:** **1X4=4**

31. విజయనగర సామ్రాజ్యాధిపతి అయిన శ్రీకృష్ణదేవరాయల కొలువులో అష్టదిగ్గజ కవులుండేవారు. వారిలో అగ్రగణ్యుడైన అల్లసాని పెద్దన మనుచరిత్ర గ్రంథాన్ని రచించెను. ఈ గ్రంథాన్నే "స్వారోచిషమను సంభవము" అని కూడా అంటారు. ఈయనకు శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా గండపెండేరాన్ని తొడగి పల్లకీ ఎత్తుకొని ఊరేగించాడు. నంది తిమ్మన 'పారిజాతాపహరణం' అనే ప్రబంధ కావ్యాన్ని రచించాడు. ఈయన ముక్కు తిమ్మనగా ప్రసిద్ధి చెందాడు.

1) 'పారిజాతాపహరణం' కావ్యకర్త ఎవరు?
2) శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో ఎంతమంది కవులు ఉండేవారు?
3) మనుచరిత్రకు మరియొక పేరేమి?
4) శ్రీకృష్ణదేవరాయలు ఎవరిని పల్లకీలో మోశాడు?

## భాగం – బి

## [వ్యాకరణాంశాలు, అలంకారం, ఛందస్సు]

**క్రింది ప్రశ్నలకు నాలుగు జవాబులు ఇవ్వబడినది. యిందులో సరియైన జవాబును ఎన్నుకొని యిచ్చిన స్థలంలో క్రమాక్షరముతో జవాబును రాయండి:** **10X1=10**

32. శుభ + ఉదయం – శుభోదయం – ఏసంధియగును?

ఎ) సవర్ణదీర్ఘ సంధి బి) గుణ సంధి
సి) వృద్ధి సంధి డి) యణాదేశ సంధి

33. గంగాతుంగలు – ఏ సమాసమగును?

ఎ) తత్పురుష బి) కర్మధారయ
సి) ద్విగు డి) ద్వంద్వ

34. చేయి, మిక్కిలి – పదాలకు నానార్థములనిచ్చు పదం.

ఎ) కరి బి) గజము
సి) కరము డి) ఏనుగు

35. సుమిత్ర యొక్క తనయుడు – వ్యుత్పత్త్యర్థమునిచ్చుపదం.

ఎ) రాముడు బి) లక్ష్మణుడు
సి) భీముడు డి) దుర్యోధనుడు

36. ఆకాశం – వికృతిని తెల్పండి.

ఎ) అకాశం　　బి) ఆకశం

సి) ఆకసం　　డి) ఆకాసం

37. ఆకాశం, గగనం – పదాలకు పర్యాయపదములనిచ్చుపదం.

ఎ) అంబరం　　బి) ధరణి

సి) వనధి　　డి) కాసారం

38. భ, ర,న, భ, భ, ర , వ అను గణాలు ఏ పద్యానికి చెందినవి.

ఎ) చంపకమాల　　బి) శార్ధూలం

సి) మత్తేభం　　డి) ఉత్పలమాల

39. తోయజ – ఈ పదం ఏ గణమగును?

ఎ) 'మ' గణం　　బి) 'త' గణం

సి) 'భ' గణం　　డి) 'ర' గణం

40. రామాయణంలోని భాగములనేమంటారు?

ఎ) పర్వములు　　బి) కాండలు

సి) స్కంధములు　　డి) సర్గలు

41. 'అంబకము' అర్థాన్ని తెల్పండి.

ఎ) బాణము　　బి) ధనువు

సి) వస్త్రము　　డి) ఆకాశం

**క్రింది సంబంధ పదాలను రాయండి** **4X1=4**

42. పేడుక – పేడ్కు ; సరసి –

43. ఇ, టి, తి, లు – ఔపవిభక్తులు; ఐ, ఔ, లు – ______

44. పనిని తెలుపునది – క్రియ; పేర్లను తెలుపునది – ______

45. నీరజము = పద్మము; భృంగము = _______

**క్రింది అలంకారమును వివరించండి:** **1X3=3**

46. నల్ల కల్వలపోలె ఉల్లసిల్లెడు నిరుల్
కాసారములలోన గ్రాలు గాత

[లేదా]

అలలతో నిండిన దేవనది రత్నాకరుణ్ణి కలవడానికి వెళ్ళు దానివలె ఉంది.

**క్రింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి గణ విభజన చేసి అది ఏ పద్యపాదమో తెల్పి లక్షణాలను తెల్పండి.** **1X3=3**

47. నాపము కూర్మితద్గురు జనంబులపై నిడి, మౌనికన్యకా

## భాగం – సి

## [సామెత, లేఖ, వ్యాసం]

**48. క్రింది వానిలో ఒక సామెతను వివరించండి.** **1X3=3**

1) అనువుగాని చోట అధికుల మనరాదు.
2) దాసుని తప్పు దండముతో సరి.
3) చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా!

49. మీ పాఠశాలలో జరిగిన గురు పూజోత్సవముని గూర్చి మిత్రునికి లేఖ రాయండి. **1X5=5**

లేదా

మీ గ్రామంలో మంచి నీటి సమస్యను పరిష్కరించమని కోరుతూ సంబంధిత అధికారికి లేఖ.

**50. కింది వాటిలో ఒకదానికి వ్యాసం రాయండి.** **1X5=5**

1) స్వచ్ఛభారత్
2) నీకు నచ్చిన రాజకీయ నాయకుడు
3) గ్రంథాలయాలు